

ప్రేమమందిరం

విశాల నేత్రాలతో నన్ను ఆరాధనగా చూస్తూ కూర్చుంది లక్ష్మి పొందికగా కుందనపు బొమ్మలా వుంది.

ప్రపంచ ప్రఖ్యాతి వహించిన ప్రేమమందిరం— తాజ్ మహల్ ముందు మేము!

"లక్ష్మీ! నిన్ను నేను ప్రేమిస్తున్నాను"— అంతవరకు మేము అజ్ఞాత ప్రేమికులం. నేను, లక్ష్మి యూనివర్శిటీలో చదువుకుంటున్నాము ఒకరి నొకరం అర్థం చేసికున్నాము. అది — యూనివర్శిటీలో మా చివరి సంవత్సరం మా ఎడ్యుకేషనల్ టూర్‌లో అనుకోకుండా 'ఆగ్రా' కూడా చేర్చబడటం మా అదృష్టం అదృష్టం — అని లన్నందుకు రెండు కారణాలున్నయ్. ఒకటి, తాజ్ మహల్ అంటే నా కెందుకో చెప్పలేనంత ప్రేమ! .. ఆ చిత్రాలను, మోడల్స్‌ను సేకరిస్తాను, తాజ్ మహల్‌ను గూర్చిన వివరాలను ఇష్టంగా చదువుతాను రెండు · అటువంటి ప్రదేశంలో ఇన్నాళ్ళూ నా గుండెల్లో గూడు కట్టుకుని, అజ్ఞాతంగా నన్ను ఉత్తేజితుణ్ణి చేసిన ప్రేమను యిలా యీనాడు నా ప్రేయసికి వ్యక్తీకరించుకునే అవకాశం లభించటం నా అదృష్టంకాక మరేమిటి??—

లక్ష్మి కళ్ళు సిగ్గుతో నవ్వాయి ఆమె లేత పెదవులు ఏదో సందేశమివ్వను విచ్చుకున్నాయి ఇంతలో ఆమె నేస్తాలు అటు రావటంతో మా ఏమాగం భగ్నమయింది లక్ష్మి మరింత సిగ్గుతో మొగ్గయి, 'ఇప్పుడే వస్తా' నంటూ వారితో వెళ్ళిపోయింది

నా మిత్ర బృందం అక్కడక్కడా స్వేచ్ఛగా తిరగటం, హాయిగా నవ్వుకుంటూ కబుర్లు చెప్పకోవటం నాకు కనిపించింది నా దృష్టిని ఆ అందాల ప్రేమమందిరం మీద కేంద్రీకరించాను

ఆ చలువరాతి స్మృతి సృష్టికర్త, నిర్మాణ హృదయం, అహరహం కృషి చేసిన కూలీలు. ఓహ్ ఎంతటి ధన్యులు???

ఆ మందిరం ముందు 'శోకానికి చిహ్నాలు'— అన్నట్లు వరుసగా నాటించిన చీకటి చెట్లు

అదిగో ఆ చలువరాతి రాళ్ళల్లో వాళ్ళ కన్నీళ్ళు వారి హృదయపు ముక్కలు పేర్చి వున్నాయ్ ఆ చీకటి చెట్లల్లో ఎవరో విలపిస్తూ వున్నారు?? నిశ్శబ్దంగా రోదిస్తూ వున్నారు?? ఆ చీకటి చెట్ల వెనుక . గతంలో...

* * *

అవి మొగల్ పాదుషాలు భారతదేశాన్ని పరిపాలించే రోజులు —

పాదుషా సతీ వియోగంలో పడ్డాడు ఆమె ప్రగాఢ మధుర స్మృతి నుండి ఆ పాదుషా కోలుకోలేకపోయాడు ఆమెను అంత ప్రాణంగా ప్రేమించాడు ఆ చక్రవర్తి ఆమె లేని జీవితంలో జీవం లేదు అందుకే ప్రపంచంలో అంతవరకు ఎక్కడా కనీ, వినీ ఎరుగని వినూత్న 'ప్రేమమందిర్' నిర్మించి, అందులో తన ప్రేయసిని వీక్షిస్తూ. శేష జీవితం గడపాలి — అని ఆలోచించాడు తన ప్రేమ అనామకం కాకూడదు, శాశ్వతం కావాలి —

దేశ, విదేశాల నుండి శిల్పులను, గొప్ప కళాకారులను రప్పించాడు నమూనాలు పరికించాడు ఏవీ, అతని హృదయాన్ని కదిలించలేదు కానీ, ఒక యువ శిల్పి... పాదుషా కోరిక నెరవేర్చగల సమర్థుడుగా కనిపించాడు. ఆ యువశిల్పి ఎన్నో నమూనాలు తయారు చేశాడు. చక్రవర్తి ఎదుట ఉంచాడు. కానీ, ఏదీ పాదుషాకు సంతృప్తి నివ్వలేదు. అన్నీ బావున్నట్లే వున్నాయి. అయితే, ప్రతి నమూనాలోనూ ఏదో ఒక లోపం కనిపించి, నిరాశపరచసాగింది — అయినా ఆ యువశిల్పి మీద పాదుషాకు విశ్వాసం సడలలేదు. నిరీక్షించసాగాడు. కొన్నాళ్ళు గడిచాయి...

ఒక రోజున పాదుషా సన్నిహితుడైన ఆస్థాన కవి... రోజు రోజుకు చక్రవర్తి వదనంలో అలముకొంటున్న నిరాశా, నిస్పృహలను గమనించి యిలా అన్నాడు: "జహాపనా? ఆ యువ శిల్పి మీద నాకూ నమ్మకం వుంది. మన నమ్మకాలను అతడు వమ్ము చేయడు. అతనిలో ఆ ప్రజ్ఞ ఉంది. అయితే నా దొక్క విన్నపము. మనం ఒక్కమారు అతని నివాసానికి వెళ్ళివస్తే బావుంటుంది. అతని కళామందిరాన్ని దర్శిస్తే, మీకొక అభిప్రాయం కలుగవచ్చు. తమ రనుగ్రహిస్తే, ఏమైనా ప్రయోజనం వుంటుందేమోనని భావిస్తున్నాను."

పాదుషా అనుగ్రహించారు.

ఆ యువశిల్పి నివాసంలోని 'కళామందిరం'లో అనేక ఊహలకు రూపకల్పనలు కలిగిస్తున్నాడు —

అతని గృహం ముందు చక్రవర్తి వాహనం ఆగింది. అందులోంచి చక్రవర్తి, ఆ కవి దిగారు.

ఆశ్చర్యపోయాడా శిల్పి — ఒక సామాన్యుని ఇంటికి, నిరాడంబరముగా యిలా చక్రవర్తి రావడమా? ఇది సంభవమేనా??

వినమ్రుడై వారిని సగౌరవంగా లోపలికి ఆహ్వానించాడు. సుఖాసీనులను చేశాడు.

నిర్మాణంలో వున్న అనేక నమూనాలను తిలకించారు చక్రవర్తి, కవి. అతని ఓర్పును, నేర్పును చూచి... ఆ శిల్పిని మరింత అభిమానించారు. అతనిలోని కళా ప్రతిభకు పరవసించిపోయారు. బుద్ధిగ అతని చేతిలో రూపురేఖలు దిద్దుకుంటున్న శిలలకు ముగ్ధులయ్యారు.

అల్లంత దూరాన... క్రొత్త సృష్టితో... మకుటాయమానంగా వెలిగిపోతూ... ఉన్నత స్థానాన్ని అలంకరించి ఉన్న... ఒక అద్భుతమైన నమూనా చక్రవర్తి దృష్టిని ఆకర్షించింది. పాదుషా హృదయం పొంగిపోయింది. అందులో తన ప్రియురాలు హసిస్తూ స్వాగతం పలికింది. మంత్ర ముగ్ధుడిలా అటు అడుగులు వేశాడు. అవగాహనతో అనుసరించాడు కవి కుమారుడు.

'ఇన్నాళ్ళూ యీ నమూనాను తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదా?' — అని తలపోస్తూ పాదుషా... ప్రేమగా... ఆ నమునామీద చేయి వేసి, నిమరబోయాడు.

అభ్యంతరం తెలిపాడు శిల్పి.

ఆశ్చర్యపోయాడు కవి కుమారుడు.

భారతదేశ చక్రవర్తి ఆశించినదానికి అభ్యంతరం చెప్పటమా? శిరస్సు తెగి, క్రింద పడక... యింకా బ్రతికివున్నాడా ఆశిల్పి??—అనిపించిందికవికి.

కానీ, అదేం జరుగలేదు. పాదుషా అతని అభ్యంతరానికి కారణం అడిగాడు.

గాంధీ కొండమీద మనకి చేరువగా నక్షత్రాలు

వినీలాకాశం పట్టు తివాసీ మీద వొలకబోసిన పులి కడిగిన ముత్యాల్లాగా కనపడే నక్షత్రాలు ఎన్ని? యెన్నో అన్ని— సరేగాని అందులో ఒక్కొక్కటి ఎంత పెద్దది? భూమికన్న "భూమిని కన్న", సూర్యుని కన్న కూడా ఒక్కొక్క నక్షత్రం ఎంతో ఎంతో పెద్దది. శీతాకాలంలో, వేసంకాలంలో, వర్షాకాలంలో ఆకాశంమీద మిల మిల మెరిసే నక్షత్రాలు ఒక్కటేనా! కావు.

రాసులంటే? ఒక్కో రాశిలో యెన్నేసి నక్షత్రాలు? సింహ రాశిలో సింహం వుంటుందా? సూర్యు డుంటాడా? కుజుడు, శని, భూమిని చూడ్డం అంటే! ధ్రువతార అంటే ఏమిటది — ఎందుకలా కదలకుండా ఒకేచోట వుంటుందది!

ల్లాంటి యీ అనంత విశ్వపు వింతలను మన నెత్తి మీదికి అతి చేరువగా చిన్న "గుడి" లోపలకి తెచ్చి, వెలుపలి వేడి, లోపలి ఉక్కబోతకూడా తగలకుండా చూపెట్టే నక్షత్ర ప్రదర్శనశాలనే ప్లానెటోరియమ్ అంటారు. ఇటువంటిది మన దక్షిణ భారతదేశంలో ఒకేఒక్కటి వున్నది. విజయవాడ గాంధీ కొండ మీద నున్న యీ నక్షత్ర ప్రదర్శనశాల విద్యార్థులు, విద్యార్థేతరులు, జిజ్ఞాసగల వారంతా చూస్తే ఆకాశంమీద కనపడే చిత్రవిచిత్రమైన దృశ్యాలెన్నో ఆ మర్నాటి నుంచి యింకా వింతగా ఆనందకరంగా కనపడతాయి. నక్షత్ర ప్రదర్శనశాలలో వీటిని శని, ఆది వారాలు స్థానిక కళాశాలల అధ్యాపకులు విశదీకరించి చూపుతున్నారు. కొండనుమొది హనుమంతరావు, రామానుజం (ఫిజిక్సు లెక్చరర్‌లు) గారలు ఒక ప్రత్యేక ప్రదర్శనలో నక్షత్రాలు, రాసులు, గ్రహాలు, గ్రహమార్గాలు మొదలైన వాటిని తేలికగా తెనుగులో సూటిగా అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు. పాఠంలా గాకుండా చక్కని కథలాగా వున్న వ్యాఖ్యానంతో గంటసేపు ఎయిర్ కండిషన్డ్ ఆకాశవిహారం చేసి బయటకువచ్చే యీ అవకాశాన్నివిజయవాడ చూడవచ్చిన విద్యార్థులు వినియోగించుకొంటే ఉభయతారకం.

—[వీరాజీ]

ప్రేమ మందిరం

ఆ యువశిల్పి కళ్ళు సజలాలయ్యాయి. ప్రభువు ముందు మోకరిల్లాడు. "క్షమించండి, జహపనా! ఇది నా ఆంతరంగిక విషయం. నా కిప్పుడు ఇరువది ఐదు వత్సరాలు. ఐదు సంవత్సరాల క్రితం నన్ను ప్రాణాధికంగా ప్రేమించి, తన అందాలతో నాలోని శిల్పికి ప్రాణాలు పోసిన... సుగుణాలఖని, సౌందర్య రాసి ఆ లోకం చేరుకున్నది, నన్నిక్కడ ఒంటరిగా వదలి. ఆనాటి నుండి 'ఆమె'ను ఈ రాళ్ళల్లో అన్వేషిస్తూ వున్నాను నేను. ఆమె స్మృతికి చిహ్నంగ యీ 'నమూనా'ను అహోరాత్రులు శ్రమించి సృష్టించాను. అందులో మా ప్రేమను నిక్షిప్తం చేశాను. అది నా ప్రాణం. అది లేకపోతే నేను జీవించలేను. ఆ నా 'ప్రేమమందిరం' నా కొక్కడికే పరిమితం. అందులో అణువణువునా నా హృదయం స్పందిస్తూ వుంటుంది. అర్థం చేసికొని, మీ మనస్సును నొప్పించివుంటే క్షమించమని ప్రార్థిస్తున్నాను."

ఆ యువశిల్పి గుండె భారమయింది. కళ్ళల్లోంచి వెచ్చని కన్నీటిధారలు చక్రవర్తి పాదాలను తడిపాయి.

పాదుషా చలించిపోయాడు. ఈ విశాల విశ్వంలో తను ప్రేమించినట్లు... మరో వ్యక్తి స్త్రీని ప్రేమించలేదని నిరూపించేందుకే, తన ప్రేమ ఔన్నత్యాన్ని లోకానికి చూపేందుకే, చనిపోయిన తన ప్రేయసి ఆత్మకు తృప్తినిచ్చేందుకే... యీ లోకోత్తర 'ప్రేమమందిర' నిర్మాణానికి పూనుకున్నాము. అది చక్రవర్తి తనకే సాధ్యం అవుతుందని భావించాడు. ఇప్పుడు... కళ్ళెదుట... ఈ యువశిల్పి... ఒక సామాన్యుడు... ఒక సామాన్యుడు... ఇతనిలో... ఇంత ప్రేమ... ఓహ్...

సదవగాహనతో చక్రవర్తి కళ్ళు చమర్చాయి. ఆ యువశిల్పిని స్నేహభావంతో స్పృశించి, లేపాడు. అతని కన్నీళ్ళు యింకా పెరిగిన అతని నల్లని గడ్డంలోకి జారిపోతూవున్నయ్. పాదుషా అతణ్ణి దగ్గరకు తీసికొని, హృదయానికి హత్తుకున్నాడు.

నిస్తేజుడై... ఈ అపూర్వ దృశ్యానికి ప్రేక్షకుడైన కవి హృదయం ఆవేశపూరితమయింది. ఉత్తమమైన కావ్య ఉల్లేఖనానికి ఉత్కృష్టమైన యిలాటి దృశ్యమొక్కటి చాలుకదా! — అనుకొని... కనురెప్పల్లోంచి ఉబుకుతున్న తడిని తుడుచుకొని, మహదానందం పొందాడు.

కొన్ని క్షణాలు అపూర్వమయిన ఆ కాలాన్ని ముగ్గురూ అనుభవించారు.

అనంతరం —

చక్రవర్తి అడిగాడు, "శిల్పీ! నువ్వెంత గొప్పవాడివో, నీ హృదయమెంత కళాత్మకమో అర్థమయింది. కానీ, మా కోరికను కాదనకు. ఆ నమూనాను మేము ఎన్నుకోవటం అత్యాశ అయినా... అది మాకు నచ్చింది."

"మన్నించగలరు పాదుషాగారు! మనవి చేశాను. కావాలంటే నా ప్రాణం తీసికొండి. నిరభ్యంతరంగ యిస్తాను. ఆ నా ప్రేమమందిరాన్ని మాత్రం అన్యులకు అంకితం చెయ్యలేను" — శిల్పి వినమ్రంగా అన్నాడు.

"శిల్పీ! కళా హృదయుడవు నీవు. ఆ మాత్రం మాలోని ఆవేదనను అర్థం చేసికోగలవనే మేము దాన్ని ఆశిస్తున్నాము. ఆ నమూనాను ప్రేమ మందిరంగా నిర్మించలేని మేము, జీవించి ప్రయోజనం లేదు."

"క్షమించగలరు, నా సాహసాన్ని" — శిల్పి కంఠం దృఢంగా పలికింది.

చక్రవర్తి గొంతు వణికింది, "శిల్పీ! ప్రేమించే హృదయం, ప్రేమించే హృదయానికే అర్థమవుతుంది. ఆ ఆశతోనే నిన్ను యింతగా అడుగుతున్నాము. మేము యీ భరత ఖండానికి చక్రవర్తులం కావచ్చు. కొన్ని లక్షల సైన్యానికి సర్వాధికారులం కావచ్చు. కానీ, మాకు తెలుసు... పాదుషాగా నిన్ను ఆజ్ఞాపించటంలేదు. ప్రేమికునిగా అర్థిస్తున్నాము.

యువశిల్పి నయనాలు అశ్రుపూరితాలయ్యాయి మళ్ళీ, — అతని గుండెను ఎవరో ఇనుప గునపాలతో పెళ్ళగిస్తున్నట్లు, నిశ్శబ్దంగా బాధను భరిస్తున్నాడు.

ఇద్దరు అపూర్వ ప్రేమికుల అవస్థను అంత వరకూ తిలకిస్తున్న కవి, వాతావరణం క్షణ క్షణానికీ విషాదపూరితం కావటం గమనించి, కలుగజేసికున్నాడు. కవి ఆ యువశిల్పి భుజంమీద ప్రేమగా చెయ్యి వేసి, "కళా హృదయా! ప్రపంచంలో ప్రేమ స్వరూపం ఏమిటో, దాని అర్థం ఏమిటో చాలా మందికి తెలియదు మిమ్మల్ని దర్శించుకుంటే తెలుస్తుంది. ఆ అదృష్టం నాకు లభ్యమయినందుకు నేనెంతో ఆనందపడిపోతున్నాను.

కానీ, ఈ క్లిష్టపరిస్థితిలో మీరు పాదుషా గారిని అర్థంచేసికోవాలి. మీరిద్దరూ అమర ప్రేమికులు. అందుకే మీరు సృష్టించుకున్న ఆ 'ప్రేమమందిరం' మీదే చక్రవర్తికి అంత మమకారం ఏర్పడింది. ప్రేమను ప్రేమ గుర్తిస్తుంది — అనటానికి యిది నిదర్శనంకూడా. మరొక్క విషయం!

శిల్పిగా, గొప్ప కళాకారునిగా మీరు ఆ నమూనాను సృష్టించగలిగారు. అది మీ జీవితానంతరం శిథిలం అయిపోక తప్పదు. అలాకాక మీ సృష్టిని పాదుషాగారికి అనుగ్రహించినట్లయితే ... ఆ నమూనాను ప్రపంచం ఆశ్చర్యపోగల మహత్తర కట్టడంగా నిర్మించగలరు. అప్పుడు మీ యిద్దరి జీవితాశయాలు నెరవేరుతాయి. మీ తదనంతరం మీ కళాకౌశలాన్ని, మీలోని అవాజ్య ప్రేమను భావితరం గుర్తిస్తుంది. మీకు వాళ్ళు జోహారు లర్పిస్తారు. మీ ప్రేమ ఆచంద్రార్కం ఆ 'ప్రేమమందిరం'లో ప్రతిఫలిస్తూ వుంటుంది. ఆలోచించి, అనుగ్రహించండి." కవి ఆ మాటలు అంటూవుండగా ... యువ శిల్పి చక్రవర్తి కళ్ళల్లోకి చూశాడు.

ఆ కళాకారుడు అనుగ్రహించాడు.

మనోహరమైన ఆ నమూనా చక్రవర్తి హస్తగతం అయిన మరునాడు ... ఉషోదయానికే ఆ యువ శిల్పి మరణవార్త పాదుషాకు తెలిసి, ఆశ్చర్యపోయారు.

అతని ప్రేమ అమరమయింది—

అతని ప్రేమమందిరం — తాజ్ మహల్ అయింది! ... ...

చంద్రోదయంలో... ఆ ప్రేమమందిరాన్ని వీక్షిస్తూ ... ఆ చీకటి చెట్లలోంచి ... ఇహంలోకి వచ్చాను నేను, మృదువైన ఆమె చేయి నా చేతి వ్రేళ్ళను స్పృశించగనే!!

ఆమె నా లక్ష్మి.